నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
శనివారం | 28 జూన్ 2025
పేజీలు 8






# గజగజ వణికిపోతున్న అక్రమార్కులు

పుల్లంపేటలో అక్రమ రిజిస్ట్రేషన్లపై ఐజీకి ఫిర్యాదు

తాజా కుంభకోణానికి ఆదిలోనే హంసపాదు

రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన ఓ రిటైర్డ్ ఉద్యోగి రెండు దశాబ్దాల క్రితం పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకుని చేసిన ఓ పెద్ద భూ కుంభకోణం వెలుగులోకి వచ్చే అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఈ పరిణామం ఎటొచ్చి ఎవరికి చుట్టుకుంటుందోనని అక్రమార్కులు గజగజ వణికిపోతున్నారు. అధికారులైతే వివరణ అడిగినా చెప్పడం లేదు. పైగా మామీద పద్దారంటూ నిష్టూరమాడుతున్నారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** నకిలీ స్టాంపుల కుంభకోణంలో ఉమ్మడి ఏపీలో కీలకపాత్ర పోషించి జిల్లా రిజిస్ట్రార్ స్థాయికి ఎదిగిన ఆ రిటైర్డ్ ఉద్యోగి రాజంపేట రెవెన్యూ డివిజన్‌ను తన కబ్జాల కోసం ఏ విధంగా భ్రష్టు పట్టించారో త్వరలోనే తేటతెల్లం కానుండటంతో తాజా, మాజీ సంబంధీకులు అంతా గజగజ వణికిపోతున్నారు. కోట్ల రూపాయలు లంచాలు మెక్కుతూ అతని కబ్జాల కోటకు నిస్సిగ్గుగా కాపలా కాస్తున్న అధికారులు కూడా కాపాడలేనంత, ఇంకా చెప్పాలంటే ఇరుక్కుపోయేంత పకడ్బందీగా జర్నలిస్టులు, న్యాయవాదులు కలిసి ఈ కుంభకోణాన్ని తవ్వుతున్నారని, కథ క్లైమాక్స్ కు వచ్చేసిందని సమాచారం. అక్రమాల స్థాయిని చూసి ఆశ్చర్యపోతున్న అన్ని రాజకీయ పార్టీల




# ఒరేయ్ సాంబ రాసుకోరా...!

❁ నమ్మింది ఎవరు నమ్మించింది ఎవరు?

❁ ముంచిందెవరు మునిగిందెవరు?

❁ చేసింది ఎవరు చేయించిందెవరు,,,

**రాజంపేట, మేజర్ న్యూస్:** అదేదో సినిమాలో చెప్పినట్లుగా ఒక నాయకుడు చెప్పే మాటలు సాంబా రాసుకోరా అనే డైలాగులు గుర్తుకు వచ్చింది. ఎందుకంటే రాజంపేట నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లను నమ్మించిందెవరు, నమ్మకద్రోహం చేసింది ఎవరు, ముంచిందెవరు ముంచేలా చేసింది ఎవరు, ప్రస్తుతం ఈ డైలాగులు అన్నిచోట్ల వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఇటీవల వరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగిన ఒక నాయకుడు అధికార పార్టీలో ఉన్న 164 మంది ఎమ్మెల్యేలు అవినీతిపరులు స్టేట్మెంట్ ఇవ్వడం చూస్తుంటే మరి ఆయన చెప్పిన మాటలు అందరికీ అనుమానాలకు తావిస్తున్నాయి. ఎందుకంటే రాష్ట్రంలో 175 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అందులో 11 మంది ఎమ్మెల్యేలు వైసీపీకి, మిగిలినవారు టిడిపి, జనసేన, బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నారు. అయితే వైసిపి ఎమ్మెల్యేలు తప్ప మిగిలిన అన్ని పార్టీల ఎమ్మెల్యేలు అవినీతిపరులని చెప్పడం చూస్తుంటే సాంబార్ రాసుకోరా అనే డైలాగు గుర్తొస్తుంది. ఎందుకంటే సదర నాయకుడు చాలాకాలంగా టిడిపిలో కొనసాగి అసంతృప్తితో బయటికి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే ఆయన ఏదైనా మాట్లాడాల్సి వస్తే తెలుగుదేశం పార్టీపై మాట్లాడవచ్చు కానీ, జనసేన, బిజెపి ఎమ్మెల్యేలు కూడా అవినీతిపరులంటూ మాట్లాడిన మాటలపట్ల పలువురు విచిత్రంగా సమాధానం ఇస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేసేటప్పుడు వైసీపీలో ఉన్న 151 యొక్క మంది ఎమ్మెల్యేలు అవినీతిపరులని తనకు ఓటేయమని అడిగిన అదే నాయకుడు ఇప్పుడు వైసీపీలోకి వెళ్లడంతో వైసిపి నాయకులు మంచివారుగా, టిడిపితో జతకట్టిన జనసేన, బిజెపి నాయకులతో కలిపి అందరూ అవినీతిపరులుగా వ్యాఖ్యానించడం పట్ల పలువురు వెటకారంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఎందుకంటే తాను కొనసాగిన పార్టీలో తనకు

మిగతా 2లో

# కార్యకర్తల బలోపేతమే తెదేపా లక్ష్యం

-సంస్థాగతంగా టిడిపి బలం వెలకట్టలేనిది

**మదనపల్లె,మేజర్ న్యూస్:** కార్యకర్తలను బలోపేతం చేయడమే లక్ష్యంగా, సంస్థాగతంగా టిడిపిని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్లడమే తెలుగుదేశం పార్టీ యొక్క లక్ష్యమని మదనపల్లి సంస్థాగత ఎన్నికల సమన్వయకర్త చమర్తి సురేష్ రాజు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ మదనపల్లె నియోజకవర్గ పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా పలువురు ముఖ్య నాయకులను కలిసి పార్టీ విధివిధానాలు,సలహాలు సూచనలపై నియోజకవర్గ ఆబ్జర్వర్స్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంగి వెంకట గురుమూర్తి ,మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త, రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు చర్చించారు. అదేవిధంగా మండల అబ్జర్వర్లు మల్లికార్జున రెడ్డి,కరణం శ్రీనివాసులు,కుడుము శ్రీనివాసులు ప్రత్యేకంగా కలిసి పార్టీ పరంగా పలు విషయాలపై చర్చించారు.



# గజగజ వణికిపోతున్న అక్రమార్కులు

(మొదటి పేజీ తరువాయి) నాయకులూ ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు.

**అప్పుడేం జరిగింది.. ఎలా లాక్కొస్తున్నారు?**

సంబంధిత అధికారులకు సూట్ కేసులిచ్చి రాజకీయ పార్టీలతో గానీ, నాయకులతో గానీ పని లేకుండా మూడో కంటికి తెలియకుండా భూములను నొక్కేయడంలో దిట్ట అయిన ఆ రిటైర్డ్ ఉద్యోగి రెండు దశాబ్దాల క్రితం తన కబ్జాలకు కేంద్రాలుగా పుల్లంపేట, రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఎంచుకున్నాడు. మనం ఎంత చదివి ఎన్ని డిగ్రీలు సాధించినా పదో తరగతి సర్టిఫికెట్టుకే ప్రాధాన్యత ఉన్నట్టు రెవెన్యూ డిపార్టుమెంట్లో ఎన్ని రికార్డులు ఉన్నా ఆర్.హెచ్.(రైట్ హోల్డర్) రికార్డుకే అధిక ప్రాధాన్యత. ఉదాహరణకు పదో తరగతి సర్టిఫికెట్టులో మీ పుట్టిన తేదీ జనవరి ఒకటి అని, పీజీ సర్టిఫికెట్లో ఫిబ్రవరి రెండు అని ఉంటే జనవరి ఒకటే చెల్లుబాటు అవుతుంది. అంటే రెవెన్యూ రికార్డుల్లో తేడాలొస్తే ఆర్.హెచ్.నే ప్రామాణికంగా తీసుకుంటారు. అందుకని రిటైర్డ్ ఉద్యోగి తన కబ్జాలకు అనుగుణంగా ఒక ఆర్.హెచ్.ను సృష్టించాడు. ఆర్.హెచ్.లో పేరు ఉండాలంటే తప్పనిసరిగా ఆ పేరుతో ఒక డాక్యుమెంట్ ఉండి తీరాలి. అందుకోసం ఆర్.హెచ్.కు అనుగుణంగా నకిలీ స్టాంపులు పుట్టించాడు. వాటికి అనుగుణంగా పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నకలు రిజిష్టర్లు చూపించాడు. దీనివల్ల ఏమవుతుందంటే అతని కబ్జాలో లేని భూములకు సంబంధించి ఆర్.హెచ్. అడిగినా, నకలు అడిగినా ఒరిజినల్ రికార్డులను జిరాక్స్ తీసి సంతకం చేసి, సీల్ వేసి ఇస్తారు. కానీ అతని కబ్జాలో ఉన్న భూములకు సంబంధించి ఆర్.హెచ్., నకలు అడిగితే డూప్లికేట్ వి జిరాక్స్ తీసి సంతకం చేసి, సీల్ వేసి ఇస్తారు. అంటే డూప్లికేట్ రికార్డును సర్టిఫై చేసి ఇస్తారు.

మీకు వంశపారంపర్యంగా ఒక ఎకరా భూమి వచ్చిందనుకుందాం. అది పాత రికార్డుల్లో మీ తాత రాముడి పేరు మీద ఉందనుకోండి. ఆర్.హెచ్., నకలు కూడా రాముడి పేరిటే ఉంటుంది. అయితే ఆ భూమి ఆ రిటైర్డ్ ఉద్యోగి ఖాతాలో ఉంటే మాత్రం ఆ ఆర్.హెచ్., నకలు వాళ్లు రాసుకున్న ఆయన పేరిట ఇస్తారు. అప్పుడేమవుతుంది? మీది దొంగ రికార్డని చెప్పి మిమ్మల్ని జైలుకు పంపిస్తారు. ఈ అక్రమాలకు ఎప్పుడూ బ్రేక్ పడకుండా ఉండటానికి, కొత్త కబ్జాలు కొనసాగడానికి అవసరాన్నిబట్టి అక్కడి అధికారులను, సిబ్బందిని "పోషిస్తూనే" ఉంటారు.

### పుల్లంపేటలో..

అలా ఆ రిటైర్డ్ ఉద్యోగి చేత పోషించబడిన పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్లలో ఒకరు 1950లో రిజిష్టరైనట్లు చూపిస్తున్న ఒక తప్పుడు డాక్యుమెంటుకు నకలు ఇచ్చారు. దీంతో బాధితులు సమాచార హక్కు చట్టం కింద ఆ రికార్డు చూడాలని పట్టుబట్టారు. తప్పనిసరి పరిస్థితుల్లో రికార్డు చూపించాల్సి వచ్చింది. రికార్డులో రిజిస్ట్రేషన్లు వరుసగా లేకపోవడం గమనించిన బాధితులు అదేంటని ప్రశ్నించారు. అప్పట్లో అంటే 1950లలో నకలు రిజిష్టర్లు రాసేవారు ముగ్గురు ఉండేవారని, ఒక్కొక్కరు ఒక్కొక్క రిజిస్టరు రాసేవాళ్లని చెప్పారు. అవాక్కయిన బాధితులు అవి కూడా తెప్పించి చూశారు. అవి తప్పుడు రికార్డులని అర్థం చేసుకున్నారు. ఏ రోజుకైనా ఉపయోగపడతాయని భావించి తమకు సంబంధించిన డాక్యుమెంట్ రిజిస్టరైన రోజే రిజిష్టరైనట్లు చూపిస్తున్న 17 డాక్యుమెంట్లకు నకళ్ల అడిగారు. సబ్ రిజిస్ట్రార్ ఒక్కోదానికి రూ.300 చొప్పున డబ్బులు కట్టించుకుని దొంగ పత్రాలకు అధికారిక ముద్ర వేసిచ్చారు.

### రాజంపేటలో...

అలాగే గత ఏడాది రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కూడా ఆ రిటైర్డ్ ఉద్యోగికి సంబంధించి 2010 జనవరిలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లను సక్రమ రిజిస్ట్రేషన్లుగా చూపుతూ ఫిర్యాదుదారుడికి ఈ-మెయిల్లో సమాధానం పంపారు. ఆ రకమైన సమాధానం ఈ-మెయిల్లో రావడం చూసి ఆశ్చర్యపోయిన ఆ ఫిర్యాదుదారుడు దానిపై అప్పీలుకు వెళ్లాడు. అది ఇప్పటికీ పెండింగ్లోనే ఉంది. ఫిర్యాదు నెంబరు జి ఆర్ 2024964111646. మరో ఉదాహరణ ఏంటంటే తాళ్లపాక రెవెన్యూ గ్రామానికి సంబంధించిన ఒక సర్వే నెంబరుకు సంబంధించి మూడుసార్లు ఆర్.హెచ్. తీసుకుంటే మూడు రకాలుగా ఇచ్చారు. అలాగే కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ ఒక సర్వే నెంబరుపైన అనేక రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇక్కడ ఓ విశేషం ఏమంటే అమ్మేసినోడికీ, ఆ భూమికీ ఏ సంబంధమూ లేదు. ఏ ఒక్క ఆధారమూ చూపకుండా అగ్రిమెంట్ లాగా రాసేసుకున్న పేపర్లను రిజిస్ట్రేషన్ చేసి పడేశారు.

**ఇక్కడ మాత్రం దాడులు జరగవు**

ఎన్ని ఆరోపణలు వచ్చినా, ఎంత మంది జర్నలిస్టులు వార్తలు రాసినా, ఎన్ని ఆధారాలతో ఫిర్యాదులు చేసినా రాజంపేట, పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో విజిలెన్స్ దాడులుగానీ, ఉన్నతాధికారుల తనిఖీలుగానీ జరిగిన దాఖలాలు లేవు. ఈ రెండు ఆఫీసుల జోలికి రాకుండా పైవాళ్లకు కూడా ప్యాకేజీలు ఉంటాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. అసలు రాకపోతే మామూళ్లుగా వచ్చేది లక్షలేనని, వచ్చి పట్టుకుంటే లంచంగా కోట్లు వచ్చి పడతాయని ఇక్కడి మోసాలపై బాగా అవగాహన ఉన్నవారు సెటైర్లు వేస్తుంటారు.

**రికార్డులు లేవంటే సబ్ రిజిస్ట్రార్లు జైలుకే !**

సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు లేవనడానికి లేదు. లేవంటే నాశనం చేశామనో, అయ్యాయనో చెప్పడమే! ఎలా చూసినా రికార్డులు నాశనం చేయడం అనేది తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఈ రికార్డులు ఆస్తి యాజమాన్యం, హక్కులు మరియు చట్టపరమైన వివాదాల పరిష్కారానికి కీలకమైనవి. రిజిస్ట్రేషన్ యాక్ట్ - 1908 లోని 16, 51, 52, 54, 55, 57, మరియు 71 సెక్షన్లు రికార్డులకు సంబంధించి సబ్ రిజిస్ట్రార్ల బాధ్యతలను తెలియజేస్తాయి. రిజిస్టర్ పుస్తకాలు, ఇండెక్స్లు, డాక్యుమెంట్లను సురక్షితంగా భద్రపరచడం, నమోదు చేయడం, అవసరమైనప్పుడు అందుబాటులో ఉంచడం వంటి విధులను వారికి అప్పగిస్తాయి. అంటే రికార్డులను సంరక్షించాల్సిన చట్టపరమైన బాధ్యత సబ్ రిజిస్ట్రార్లదే! అందువల్ల రికార్డులు లేవంటే సంబంధిత సబ్-రిజిస్ట్రార్లకు ఐపీసీ సెక్షన్ 120%డీ%, 201, 204, 477 కింద, 1908 రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం సెక్షన్ 81, 82 కింద ఏడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. అవినీతి నిరోధక చట్టం 1988 ప్రకారం సెక్షన్ 7, 13 కింద పదేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించొచ్చు. సబ్-రిజిస్ట్రార్ ఒక ప్రభుత్వ ఉద్యోగి కాబట్టి శాఖాపరమైన చర్యల కింద సస్పెండ్ చేయడం, ఉద్యోగం నుంచి తొలగించడం చేస్తారు. ఇవన్నీ ఒక ఎత్తయితే బాధితులు సబ్-రిజిస్ట్రార్పై సివిల్ కోర్టులో కేసు వేస్తే వాళ్లకు నష్టపరిహారం కూడా చెల్లించాల్సి ఉంటుంది. తప్పుడు పత్రాలు రిజిస్ట్రేషన్ చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా కూడా సబ్ రిజిస్ట్రారుకు 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశాలు ఉన్నాయి. ఎక్కడ శిక్షలు పడతాయి అనుకోవద్దు, జైలు శిక్ష పడకున్నా, చాలామందికి పెద్ద ఎత్తున "జరిమానాలు" చెల్లించుకోవాల్సి వస్తుంది. అక్రమ సంపాదన తుడిచిపెట్టుకుపోతుంది. ఆస్తులు కబ్జా అయితే యజమానులు పడే కష్టాలకన్నా తప్పు చేస్తే సబ్ రిజిస్ట్రార్ పడే కష్టాలెక్కువగా ఉంటాయనే విషయాన్ని ప్రజలకు విపులంగా తెలియజేయడమే "నేటి దినపత్రిక సూర్య" ఉద్దేశ్యం.

## తాజా కుంభకోణానికి ఆదిలోనే హంసపాదు

1950లలోనే పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో వేలాది రిజిస్ట్రేషన్లు జరిగినట్లు చూపిస్తున్న దొంగ పత్రాల గుట్టు రట్టయ్యే సమయం ఆసన్నమైనట్లు కనిపిస్తోంది. నిజం నిప్పు లాంటిది కాబట్టి ఏ పొద్దయినా పొగ రాసుకోక తప్పదన్నట్లు ఇక్కడ కూడా నాలుగేళ్లుగా పొగ రాజుకుంటూనే ఉంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ఇక్కడ జరిగిన తప్పుడు రిజిస్ట్రేషన్లు అగ్గి రాజేశాయి. నాలుగు నెలల తర్వాత వాటికి సంబంధించిన 1బిలు చూస్తే ఒకే పేరుతో రెండు ఖాతా నెంబర్లు ఉండటం, రెండింటిలో కలిపి 22 ఎకరాలకు పైగా మ్యుటేషన్ అయి ఉండటం, ఈసీ చూస్తే తొమ్మిది ఎకరాలే రిజిస్ట్రేషన్ జరిగినట్లు చూపడం, నకళ్లు చూస్తే 16 ఎకరాలు రిజిస్ట్రేషన్ జరిగినట్లు చూపడం, ఆన్లైన్ నకళ్లలో డాక్యుమెంట్ ఫస్ట్ పేజీలో "డిజిటల్ సైన్ నాట్ వెరిఫైడ్" అని రావడం, చలానాల క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే "నాట్ యుటిలైజ్డ్" (ఉపయోగించలేదు) అని వస్తుండటం, తర్వాత ఆఫీసులో నకలు తీసుకుంటే "సిగ్నేచర్ వ్యాలిడ్" అని రావడం, ఇవన్నీ కలగలిపి చూసినోళ్లు ఐజీఆర్ఎస్ పోర్టల్లో ఐజీకి కంప్లయింట్ చేయడం చకచకా జరిగిపోయాయి. ఫిర్యాదు చేసి పదిరోజులు కావస్తున్నా దాని స్టేటస్ ఇంకా పురోగతి సాధిస్తున్నట్లే చూపిస్తోంది. ఈ నేపథ్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏ చిన్న వార్త వచ్చినా అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రింగ్ లీడర్ అయిన రిటైర్డ్ ఉద్యోగి కూడా గతంలో చేసిన కుంభకోణం వెలుగు చూస్తే కొట్టేయాలనుకున్న భూములు తనకు కాకుండా పోతాయని, పడిన శ్రమ, పెట్టిన ఖర్చు వృథా కావడంతోపాటు జైలుకు కూడా పోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. విచారణ అటొచ్చి, ఇటొచ్చి తన ట్రస్టుకు చుట్టుకుంటే కొంప కొల్లేరై పోతుందని గజగజా వణికిపోతున్నట్లు సమాచారం.

**తప్పుడు పత్రాలు చూసి భయపడకండి**

రాజంపేట, పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గత 20 ఏళ్లుగా అవినీతి తాండవిస్తూనే ఉందన్న ఆరోపణలు చాలా బలంగా ఉన్నాయి. ఇలాంటప్పుడు ఎంతమంది బాధితులై ఉంటారోనన్న ఆలోచనే ఆందోళన కలిగిస్తుంది. అందుకని "నేటి దినపత్రిక సూర్య" తన పాఠకులకు కొంతమేర అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తోంది.

## ఒకటి రెండు పత్రాలు ఉంటే సరిపోదు

ఆస్తి ఎవరిదనే విషయమై వివాదం తలెత్తినప్పుడు సాధారణంగా చూసేది నకలు, ఆర్.హెచ్. మాత్రమే. అవి తారుమారయ్యాయి కాబట్టి హక్కుదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలి. అదేంటంటే మీకు అనుమానం ఉన్న ఆర్.హెచ్.ను పరిశీలనగా చూడండి. అందులో పేరు, విస్తీర్ణం ఉంటే సరిపోదు. డాక్యుమెంట్ నెంబరో, పట్టా నెంబరో తప్పకుండా ఉండాలి. అలాగే నకలుపై అనుమానాలు ఉంటే దానికి సంబంధించిన డాక్యుమెంట్ రిజిష్టరు, థంబ్ ఇంప్రెషన్ (వేలిముద్రలు) రిజిష్టరు, కీ రిజిష్టరు చూపమని సమాచార హక్కు చట్టం కింద అడగాలి. అప్పటికీ మా వద్ద లేవని, చూపడానికి వీల్లేదని అంటే అదేమాట పేపరుపై రాసి సంతకం పెట్టి ఇవ్వమని అడగాలి. అప్పుడు తప్పకుండా చూపిస్తారు. ఆయా రిజిష్టర్లలో మీ దగ్గరున్న అనుమానాస్పద నకలుకు సంబంధించిన వివరాలు అంటే అదే నెంబరు, అవే పేర్లు, అవే సంతకాలు, అదే తేదీ, అంతే ఆస్తి ఉన్నాయా, లేదా అని చూడాలి. ఏ ఒక్క రిజిష్టరులోనూ తేడాలు ఉండకూడదు. నకలుకు, వీటికీ పొంతన కుదరనప్పుడు ఆయా పత్రాలకు రుసుము చెల్లించి సర్టిఫైడ్ కాపీలు తీసుకోవాలి. ఆ తర్వాత మీ శక్తి కొద్దీ మీరు సులువుగా పోరాడవచ్చు.

## ఒరేయ్ సాంబ రాసుకోరా...!

(మొదటి పేజీ తరువాయి)ప్రాధాన్యత లేకపోతే ఆ పార్టీపై అసంతృప్తితో మాట్లాడవచ్చు కానీ మిగిలిన పార్టీ ఎమ్మెల్యేలను కూడా అదే కోవకు కట్టేసి ప్రమాణం చేయమని చెప్పడం చూస్తుంటే మరి వైకాపాలో చేరిన సందర్భంగా ఏదో ఒకటి మాట్లాడాలని మాట్లాడారో లేక సదరు నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారో తెలియదు కానీ ప్రస్తుతం ఆయన మాటలకు తెలుగు తమ్ముళ్ళ తో పాటు జన సైనికులు, కాషాయ దళం కూడా కౌంటర్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశాయి. మరి 164 మంది ఎమ్మెల్యేలు ఆయన చేసిన వ్యాఖ్యలకు ఏమి సమాధానం ఇస్తారో వేచి చూడాలి.మరి అంత అవినీతి పార్టీ లో ఇన్ని రోజులు ఎలా కొనసాగారని,ఒక వేళ ఆయన గెలిచి ఉంటే ఈ మాటలు మాట్లాడేవారా అని,అంత రాజకీయ మహిమ అని పలువురు తెలుగుతమ్ముళ్లు వ్యాఖ్యానిస్తున్నారు.

## హార్సిలీహిల్స్ ని అభివృద్ధి చేయమంటే అమ్ముకుంటారా..!

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఒక పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ మదనపల్లె నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కృష్ణప్ప, మురళి మాట్లాడుతూ దేశంలోనే గొప్ప చరిత్ర కలిగిన హార్సిలీహిల్స్ ని అభివృద్ధి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానిస్తోందన్నారు.పతాంజలి యజమాని రాందేవ్ బాబా తన వ్యాపార విస్తరణ కోసం మంచి వాతావరణ ఉంటుందని గుర్తించి హార్సిలీ హిల్స్ కొండను కాజేయడానికి ప్రయత్నం చేస్తున్నారని,ఈ ప్రక్రియ రెండు మూడు నెలలుగా జరుగుతుందని, అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం యోగా డేలు నిర్వహించి 300 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందన్నారు.ఇప్పుడు యోగా గురువుకు హార్సిలీ హిల్స్ ను బహుమతిగా ఇవ్వడానికి పూనుకుందని, బాబా యోగా ముసుగులో హార్సిలీహిల్స్ ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.చరిత్ర కలిగిన హార్సిలీహిల్స్ ని అభివృద్ధి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ యజమాని రాందేవ్ బాబాకు అప్పగించడం సరైంది కాదని,దీనిని సిపిఐ పూర్తిగా వ్యతిరేకిస్తున్నదన్నారు.ఒక దోపిడీదారుడికి ప్రభుత్వ యంత్రాంగం ఐఏఎస్,ఐపీఎస్,రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా రాచమర్యాదలు అందిస్తూ వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చేతనైతే హార్సిలీ హిల్స్కి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి,టూరిజం డెవలప్ చేయాలే తప్ప కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. హార్సిలీ కొండపై ఒక సెంటు భూమిని ఎవరికైనా అప్పజెప్పితే ప్రజాసంఘాలు,ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్రశేఖర్,దివాకర్,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి నాయకుడి మృతికి నిఖులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు:ఆకస్మాతుగా మృతి చెందిన వైస్సార్సీపీ సినియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి, డాల్ఫిన్ డేల్ స్కూల్ అధినేత పంజం సుకుమార్ రెడ్డి భౌతియాకయానికి ఈరోజు మధ్యాహ్నం అనంతరాజంపేట,పంచాయతి తురుపుపల్లి గ్రామం వారి స్వగృహం నందు పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన లివైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిది&నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు కడప పార్లమెంట్ నియోజకవర్గల పరిసలకులు కొండూరు అజయ్ రెడ్డి , వైస్ ఎంపీపీ కొండూరు విజయ్ రెడ్డి అంతేకాకుండా ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని ఆయనకు నివాళ్ళులు అర్పించారు.



## వేలంపాట ద్వారా రూ.31,600 ఆదాయం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట పట్టణం నందు వెలసిన శ్రీ గ్రామదేవత ఆలయానికి సంబంధించి, పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న మొత్తం ఏడు షాపు రూముల నిర్వహణ కొరకు బహిరంగ వేలంపాటను శుక్రవారం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.మునిరాజ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం ఆవరణంలో ఈ వేలం పాటను దేవాదాయ శాఖ నిబంధనలకు లోబడి నిర్వహించామని,మూడు సంవత్సరాల కాలపరిమితితో నెల బాడుగులకు ఈ రూములకు వేలంపాటలు నిర్వహించామన్నారు.ఈ బహిరంగ వేలంలో రూ.10000 ధరావత్తు చెల్లించి 28 మంది పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు.ఏడు రూముల్లో రెండు రూములు ఎవరు వేలం పాట పాడడంలో ఆసక్తి కనపరచకపోవడంతో రెండు రూములు మినహాయించి ఐదు రూములు వేలంపాట నిర్వహించినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.గతంతో పోల్చుకుంటే తొమ్మిది వేల 700 రూపాయలు లాభం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు ఇన్స్పెక్టర్ శశి కుమార్,ఈవో ఎండోమెంట్ మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్పెషల్ డ్రైవ్

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట గ్రామంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి జే సుజాతమ్మ ఒంటిమిట్ట పురవీధుల్లో తిరుగుతూ తడి పొడిచెత్త వేరుచేయువిధానంపై ప్రజలకు అవగాహన కల్పించి ఇంటింటా కలియతిరగడం జరిగినది .అందులో భాగంగానే ప్రతిదినము ట్యాంకులు యందు క్లోరినేషన్ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించి వారియొక్క ఆయురారోగ్యా లను కాపాడాలని, వర్షాకాలంలో కూడా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కు తెలియజేసినారు కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు సిబ్బంది పాల్గొన్నారు.







## పెన్షనర్ల సంక్షేమానికి తన సంపూర్ణ సహకారం

### - మదనపల్లె ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా

### - ప్రభుత్వ పెన్షనర్ల అసోషియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణంలోని ఏపీఎన్జీఓ భవన ప్రాంగణంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్,మదనపల్లె శాఖ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవం ఏపీజీపీఏ మదనపల్లె శాఖ అధ్యక్షుడు బీటీ నరసింహులు,ఏపీఎన్జీఓ అధ్యక్షుడు ఎస్.నరసింహా రెడ్డిల ఆధ్వర్యంలో మదనపల్లె ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాచే జరిగింది. ఈ సందర్భంగా మదనపల్లె ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా మాట్లాడుతూ పెన్షనర్లకు కావలసిన అన్నిసౌకర్యాల కొరకు అనుక్షణం కృషి చేయడంతోపాటు తాను పెన్షనర్లకు అందుబాటులో ఉంటానని తెలిపారు.మదనపల్లె శాఖ అధ్యక్షుడు బీటీ నరసింహులు మాట్లాడుతూ గత కొన్నిఏళ్లుగా చేసిన నిరంతర కృషి,పెన్షనర్ల సహాయ సహకారాలతో నేటికి నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవం నిర్విఘ్నముగా జరిగిందని తెలియచేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల అసోషియేషన్ రాష్ట్రశాఖ ఉపాధ్యక్షుడు రెడ్డెన్న మాట్లాడుతూపెన్షనర్ల సమస్యలపైన ఏపీజీపీఏ నాయకత్వంలో సాధించవలసిన సమస్యలపై ప్రసంగించారు.ఎపి ప్రభుత్వ పెన్షనర్ల అసోషియేషన్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు ఎల్.ఆత్మానంద నాయుడు మాట్లాడుతూ అసోసియేషన్ నిర్మాణము,సమస్యల సాధన వంటి అంశాలను గూర్చి చర్చించారు. ఎపి ప్రభుత్వ పెన్షనర్ల అసోషియేషన్ అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్షుడు బి.వెంకటరమణ,ప్రభుత్వ పెన్షనర్ల అసోషియేషన్ చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షుడు నాగరాజులు మదనపల్లె శాఖ సాధించిన నూతన భవన ప్రారంభోత్సవం జరిగినందున మదనపల్లె శాఖకి అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డెన్న,అన్నమయ్య జిల్లాశాఖ అధ్యక్షుడు బి.వెంకటరమణ, చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షుడు నాగరాజుకి సభాముఖంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు,రాష్ట్ర పెన్షనర్ మునిగోటి శ్రీనివాస శర్మ రాష్ట్ర పెన్షనర్లకు కూడా ఎంఎల్సీ పదవులు,రాష్ట్ర పెన్షనర్లకు పెన్షనర్ల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వాటి సాధనకై తగు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల అసోషియేషన్ మదనపల్లి కోశాధికారి కే.నరసింహులు,ఏపీఎన్జీఓ అధ్యక్షుడు ఎస్.నరసింహా రెడ్డి,సెక్రటరి సీ.రెడ్డిశేఖర్,అసోషియేషన్ సభ్యులు తరిగొండ నాగరాజ,మునిగోటి శ్రీనివాస శర్మ,చలమయ్య,సాబీర్ బాషా,సి.భాస్కర రెడ్డి,చిన్నప్ప,రాధ, రెడ్డెప్ప రెడ్డి,బండి రెడ్డెప్ప,పి.రెడ్డెప్ప నాయుడు,శ్రీనివాసులు,అనంత రామారావు,నరసింహులు పాల్గొన్నారు.

## జూలై 9వ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు మద్దతుగా ఏఐటీయూసీ కార్మిక సంఘం సమ్మె నోటీసు



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట ఏపీఎండిసి ప్రాజెక్ట్ అధికారి గోపినాథ్ సార్ గారికి త్రివేణి కంపెనీ ప్రాజెక్ట్ అధికారి జగదీశ్ సార్ గారికి ఏఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ హాజరై మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కనీస వేతనం 35,000 రూపాయలు ఇవ్వాలి. ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ ఆపాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం రైల్వే కోడూరు కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.జూలై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం కోసం రైల్వేకోడూరులో అన్ని మండల కేంద్రాల్లో కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ఉద్యోగులు విధులు బహిష్కరించి భారీగా ప్రదర్శనలు సమ్మెను ఉధృతంగా తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎండిసిఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పోకురు మురళి, కామ్రేడ్ తుమ్మల కృష్ణ చైతన్య, ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు త్రివేణి కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ నాగరాజు ,కామ్రేడ్ వెంకటరమణ,కార్మికులు నాయకులు పాల్గొన్నారు .

## తడి పొడి చెత్తతో ఎరువు తయారు చేయొచ్చు

### - డివిజినల్ పంచాయతీ అధికారి నాగరాజు



**పెద్దతిప్పసముద్రం,మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండలంలోని పులికల్లు సంపద కేంద్రాన్ని శుక్రవారం డివిజినల్ పంచాయతీ అధికారి నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తసంపద కేంద్రాల్లో ఎరువుల తయారీ చేయొచ్చు అని రైతులకు కూడా ఎంతో ఉపయోగకరమని కాబట్టి రైతులు అందరూ ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.హరిత మిత్రలు ఇల్లీలు తిరిగి తడిపొడి చెత్తను సేకరించాలన్నారు. చెత్తను రోడ్డు ప్రక్కన పడవేయరాదని అలా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్ పంచాయతీ కార్యదర్శి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,నైతిక విలువలు నేర్పడంలో అగ్రగామి విజయభారతి పాఠశాల






## విద్యార్థులను సన్మార్గంలో నడిపిస్తున్న డాక్టర్ ఎన్.సేతు – ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ప్రశంసలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విలువలు,క్రమశిక్షణ, దేశభక్తిని విద్యార్థులకు నేర్పించడంలో విజయభారతి పాఠశాల ముందు వరుసలో ఉంటుందని,విద్యార్థులను సన్మార్గంలో నడపడంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతుకు ఎవరూ సాటిరారని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ప్రశంసించారు.శుక్రవారం పాఠశాలలో (ఇన్వెస్టర్ షెర్మనీ) కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ నిశ్చిత అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా,బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి,టిడిపి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గురుమూర్తిలు హాజరయ్యారు.ముందుగా అతిథులకు డాక్టర్ ఎన్.సేతు, ప్రిన్సిపాల్ నిశ్చితాలు ఘనస్వాగతం పలికి శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా విజయ భారతి పాఠశాల ద్వారా ఎంతోమంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ ఎన్.సేతు ఒక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో విజయభారతి విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణమన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించడంతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక స్పృహ,దేశభక్తి,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సహించడం జరుగుతో ందన్నారు. కొన్ని పాఠశాలలో లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని,అయితే విజయభారతి పాఠశాలలో మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు చదువు కునేందుకు అతితక్కువ ఫీజులు నిర్ణయించడం శుభసూచకమ న్నారు. ఇటీవల ఇద్దరు పాఠశాల విద్యార్థులు ప్రతిభ అవార్డులు అందుకోవడం వారి నిబద్ధతకు నిదర్శన మన్నారు. ముమ్ముందు విద్యార్థులకు మరింత సేవచేసే శక్తిని డాక్టర్ ఎన్.సేతుకు ఆ భగవం తుడు ప్రసాదిం చాలని కోరుకున్నారు.అనంతరం బిజెపి సీనియర్ నాయ కులు చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఎన్.సేతుతో తనకు కొన్ని దశాబ్దాలుగా మంచి అనుబంధం ఉందన్నారు. ఆయన ఆలోచన ధోరణి,మాట తీరు ఎంతగానో ఆకట్టుకుంటాయన్నారు.పాఠశాలలో జాతీయ పండుగలు,సాంప్రదాయ పండుగలు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతారన్నారు. పాఠశాలలో జరిగే దాదాపు అన్ని కార్యక్రమాలకు తనను ఆహ్వానిస్తూ ప్రత్యేకంగా గౌరవి స్తున్న డాక్టర్ ఎన్.సేతుకు కృతజ్ఞతలు తెలుపుతున్నా నన్నారు.విద్యార్థులుపట్టుదలతో చదివివారు నిర్దేశించుకున్న లక్ష్యాల వైపు పయనించాలన్నారు. అనంతరం డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనపై మంచి పట్టు ఉన్న వ్యక్తి అన్నారు.ఓవైపు ప్రజా సంక్షేమం,మరోవైపు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారన్నారు.ఏ కార్యక్రమానికిఆహ్వానించినహాజరవ్వడంఆయన మంచితనానికి నిదర్శనమని కొనియాడారు.విద్యార్థులు స్వేచ్ఛగా చదవాలని,తద్వారాఉత్తమ మార్కులు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు, మదనపల్లి పట్టణానికి తీసుకురావాలన్నారు.అనంతరంపలుఅంశాల్లోప్రతిభకనబరిచిన విద్యార్థులనుప్రత్యేకంగాఅభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాకు సంబంధించి ఈవీఎంలనభద్రపరిచినగోదామువద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని, ఈవీఎంల గోదామును పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును గురువారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్‌సమాధానం ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో వివిధపార్టీలప్రతినిధులతోఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా పెరిగిన చోట్ల పోలింగ్ కేంద్రాలు పెంచడం పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులు తదితర అంశాలలో సందేహాలు మరియు సూచనలను సంబంధిత ఈఆర్ఓలకు సమర్పించాలని పార్టీలప్రతినిధులనుకోరారు.కార్యక్రమంలో డిఆర్ఓ కె. మధుసూదన్ రావు,ఆర్డిఓఏ.శ్రీనివాస్,తాసిల్దార్ నరసింహ కుమార్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చిన జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివచంద్రారెడ్డి

**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్ :** కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొని రెడ్డి శివ చంద్ర రెడ్డి రైల్వేకోడూరు మండలంలో ప్రముఖ వైసిపి నాయకుడు సుకుమార్ రెడ్డి మృతి చెందారని తెలుసుకొని ఆయనకు నివాళు లర్పించేందుకు బయలు దేరి న ఆయన మార్గమధ్యంలోని మంగంపేట సమీపంలో గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొండంతో రోడ్డుపై పడి రక్తం కాచుకుంటూ ఉన్న భార్యా భర్తలను చూసి మానవతా దృక్పథంతో కారు ఆపి వారిని పరామర్శించి ఆయన తన సొంత వాహనంలోనే గాయపడిన వారిని రైల్వేకోడూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి దగ్గరుండిప్రథమచికిత్స చేయించారు. క్షతగాత్రులు రైల్వే కోడూరు మండల పరిధిలోని కే బుడుగుంటు పల్లి గ్రామానికి చెందిన జ్ఞానేంద్ర, శ్యామలాదేవిగా గుర్తించారు.



# విద్యార్థులను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత యాజమాన్యాలదే

## – ప్రిన్సిపాల్స్,కరస్పాండెంట్లకు డీఎస్పీ మహేంద్ర సూచన



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు కళాశాలల కరస్పాండెంట్స్ ప్రిన్సిపాల్స్ తో మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్.మహేంద్ర సమావేశం నిర్వహించి,గురువారం నిర్వహించిన అంతర్జాతీయ యాంటీ డ్రగ్ డే ర్యాలీని విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారికి పలు సూచనలు సలహాలు తెలియచేశారు.అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ప్రతి పాఠశాల కళాశాలలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయాలని, అలాగే ఎలాంటి ర్యాగింగ్ జరగకుండా పాఠశాల కళాశాల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని,ప్రతి విద్యాసంస్థలోనూ సీసీ కెమెరాలు తప్పనిసరిగా పాఠశాల మరియు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసుకోవాలన్నారు.మీకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మాదకద్రవ్యాల వినియోగం పట్ల జరిగే దుష్పరిణామా లను విద్యార్థులకు వివరించాలని,ఇలాంటి విషయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా డిఎస్పీ తెలియజేశారు.ఈ సమావేశానికి హాజరైన మదనపల్లి 1 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎరిషా వలి,టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామచంద్ర,తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ కళా వెంకటరమణ ఉమ్మడిగావారికిపలుసూచనలనుసలహాలను అందజేశారు.తల్లి,తండ్రి తరువాత దైవాని కన్నా గురు స్థానానికే మొదట విలువ ఇచ్చారని, విద్యార్థులను బంగారు భవిష్యత్తు వైపు నడిపించే బాధ్యత మీదేనని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల కరస్పాండెంట్స్ ప్రిన్సిపాల్స్ పోలీసు శాఖకు తమవంతు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈసమావేశంలోశ్రీజ్ఞానాంబిక విద్యాసం స్థల అధినేత రాటకొండ గురు ప్రసాద్ నాయుడు,ప్రైవేటు పాఠశాలల అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు రఘునాథ రెడ్డి,ప్రెమ్సా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ,కృష్ణారెడ్డి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కృష్ణారెడ్డి,నారాయణ ప్రిన్సిపాల్ తారకరామనాయుడు, ఎన్.ఎల్.ఎఫ్ రామ కృష్ణా రెడ్డి,మహర్షి కేశవ రెడ్డి,సాయి విద్యానికేతన్ మోడెం శ్రీనివాసరావు మదనపల్లి పట్టణం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.



## రెడ్డివారి పల్లి సత్యనారాయణపురం కాలనీలో గంగమ్మ తల్లికి దీపాలు సమర్పణ



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండల పరిధిలోని రెడ్డివారిపల్లి సత్యనారా యణపురం కాలనీలో గంగమ్మ తల్లి జాతర అనంతరం శుక్రవారం రోజున అమ్మవారికి దీపాలు సమర్పించడం జరిగినదనిఆలయకమిటీ గంధం చిరంజీవి, వడ్డే శంకర్, మంగళ వీరన్న, గుంటూరు ప్రజాపతిఈశ్వరయ్య,జీవా,ఖాదర్ భాషా, పడమటి సురేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రారంభమైన జాతర శుక్రవారం దీపాల సమర్పణ అనంతరంఅమ్మవారినిమజ్జనంతో ముగుస్తుం దని నిర్వాహకులు తెలియజేశారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరిట రెడ్డివారి పల్లి పంచాయతీలో సుమారు 2000 పైగా ఇల్లు నిర్మించడంజరిగింది. నిర్మించిన నాటి నుండి మొదటి సారిగా కాలనీ వాసులంతా ఐకమత్యంగాఉంటూప్రజలందరూ సంపూర్ణ మైన ఆరోగ్యంఉండాలనిమనస్ఫూర్తిగాకోరు కుంటూగంగమ్మతల్లికిశుక్రవారం రోజున దీపాలు సమర్పించడంజరిగింది.కాలనీలోని ప్రజలంతాతమశక్తిమేరఅమ్మవారికికానుకలుసమ ర్పించిజాతరనుదిగ్విజయం చేయడం లో సహాయసహకారాలుఅందించాలని వారం దరికీ ఆలయకమిటీతరఫునధన్యవాదాలు తెలుపుతున్నామని నిర్వాహకులు తెలియజేశారు.

## మహమ్మదీయులకు నూతన సంవత్సరమైన మొహర్రం నెల ప్రారంభం

– శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఇస్లాం కాలమానం ప్రకారం మొహర్రం మహమ్మదీయులకు మొదటి నెల,నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా నియోజకవర్గ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మొహర్రం నెలవంక దర్శనం కావడంతో కొత్త ఏడాది మొదలైన సందర్భంగా ముస్లిం సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఈ నూతన సంవత్సరం విశ్వమానవాళి జీవితాలలో సుఖ సంతోషాలను,శాంతిని,ప్రగతిని తీసుకురావాలని అల్లాహను ప్రార్థించడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే ఈ ఏడాది నియోజకవర్గంలో అభివృద్ధి,ప్రభుత్వ సహకారంతో,ప్రజల భాగస్వామ్యంతో శరవేగంగా సాగుతుందని ఆకాంక్షించారు.



## పల్లెకు పోదాం...ఆరోగ్యాన్ని పరిరక్షిద్దాం




**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** డాక్టర్స్ డే సందర్భంగా జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు “ఆవో గావ్ చలే – అడాప్ట్ ఏ విలేజ్” ( పల్లెకు పోదాం ,ఆరోగ్యాన్ని పరిరక్షిద్దాం – ఒక గ్రామాన్ని దత్తకు తీసుకుందాం) రాజంపేట ఐఎంఏ, పుల్లంపేట మండలం పెరియావరం అనే గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి షుగర్, బిపి పరీక్షించి ప్రస్తుతం వాళ్ల అనారోగ్య సమస్యలను తెలుసుకొనివాటికి సరిపడా ఉచిత మందులు ఇవ్వడమైనది.జాతీయఐ ఎంఏ పిలుపుమేరకు మేరకు పుల్లంపేట మండలంలోని పెరియ వరం అనే గ్రామాన్ని ఆరోగ్య పరిరక్షణకై కట్టుబడి దత్తత తీసు కోవడం ఉచిత ఓపి సేవలు పొందడానికి ఆ గ్రామంలో ఉన్న కుటుంబాలు అన్నింటికీ హెల్త్ కార్డు ఇవ్వడం జరిగింది. ఈ దత్తతలో భాగంగా ఆ గ్రామంలోని ప్రజలకు ఆరోగ్య సమస్యలకుఉచితసలహాలు,గ్రామ పరిసరాల పరిశుభ్రత, సమతుల్య ఆహార ప్రాముఖ్యత, దంతాల పరిశుభ్రత ప్రాముఖ్యతవంటి వాటిపై నిత్యం అవగాహన కల్పించడానికి తరచుగా గ్రామానికి సందర్శించి సలహాలు సూచనలు ఇవ్వడం ఈ కార్యక్రమంలోని భాగం ఇందులో భాగంగానే ఈ రోజు అనగా శుక్రవారం రాజంపేట ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జె. చలమయ్య , ఆంధ్రప్రదేశ్ ఐఎంఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ ఎస్. బాలరాజు , కార్యదర్శి డాక్టర్ జి. శ్రీహరి, కోశాధికారి డాక్టర్ ఎన్ ధనశ్రీ ఐఎంఏ సభ్యులు డాక్టర్ కె. జగన్మోహన్ , డాక్టర్ సి సునీల్ ,డాక్టర్ సిఅనిల్ కుమార్, డాక్టర్ జె అరవింద్, డాక్టర్ లలిత, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సభ్యులుఅయిన దంత వైద్యులు డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రదీప్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందులో పాలుపంచుకున్న ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సభ్యులు మరియు క్యాంప్ నిర్వహణకి సహకరించిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాము.





## రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయండి : ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ





**కలికిరి మేజర్ న్యూస్:** రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ ఏపీఎం దేవసేనను ఆదేశించారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో సంఘ మిత్రల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ హాజరై ఎస్ హెచ్‌జి, ఎంఎల్‌పిల గురించి, ఉన్నతి, శ్రీనిధి, వివో సంఘాల రికవరీ గురించి సమీక్షించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాంకర్స్ తో బేసిక్ కు వెళ్లి హెచ్ ఎల్ పి ఐ గ్రౌండింగ్ చేయమని తెలియజేశారు. శ్రీనిధి మేనేజర్ మౌనిక స్నేహితులు మరియు రికవరీ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం లు గంగరాజు, వేణుమాధవ్ ఏపిఎం ఎఫ్ పి ఓ రమేష్, మండల ఏపిఎం దేవసేన, సీసీలు, సంఘమిత్రలు, రికవరీ డైరీ మేనేజర్ కిజర్ లు పాల్గొన్నారు.

## హార్సిలీహిల్స్ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే సహించేది లేదు

– పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయాలి – కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్,వామపక్ష ప్రజా సంఘాలు అభ్యంతరం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ఊటీగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ లో కార్పొరేట్ సంస్థకు భూములు అప్పగించడాన్ని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్,సిపిఐ, ఏఐటియుసి,ఆమ్ ఆద్మీ,సిపిమం,బాస్ సంస్థ నాయకులు వ్యతిరేకించారు.ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌ను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చొరవ తీసుకొని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు,సీపీఐ పార్టీ నాయకులు కృష్ణప్ప,మురళి,ఏఐటియుసి నాయకులు సాంబశివ,ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి సయ్యద్ రహీం,బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్,సిపిఎం పార్టీ నుండి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వరమ్మ,మహమ్మద్ అలీలు హాజరయ్యారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ యోగా గురువు రాందేవ్ బాబాకు భూములు కట్టబెడితే వామపక్ష పార్టీలు,ప్రజాసంఘాలతో కలసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.వ్యాపారవేత్త రాందేవ్ బాబా మదనపల్లె చేరుకున్న సందర్భంలో సబ్ కలెక్టర్,డియస్పీ,నియోజకవర్గ అధికారులు స్వాగతం పలకడంపై ఆక్షేపించారు.హార్సిలీహిల్స్‌లో వైసిపి ప్రభుత్వం యాత్ర సినిమా డైరెక్టరుకు భూ కేటాయింపులు చేస్తే వ్యతిరేకించిన అనాటి కూటమి నాయకులు నేడు పతాంజలి కార్పొరేట్ సంస్థకు అప్పగించడాన్ని ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు.కార్పొరేట్ సంస్థ కోసం భూ కేటాయింపు చేస్తే సమర్థించబోమని ప్రజా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.సీపీఐ నాయకులు పియల్ నరసింహులు,కృష్ణప్ప,మురళి, సాంబ శివలు మాట్లాడుతూ టూరిజం ప్రాజెక్టు కింద హార్సిలీహిల్స్ ను మరింతగా అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం ఒక మతానికి సంబందించిన పతాంజలి కార్పొరేట్ సంస్థకు భూములు అప్పగిస్తే అది ప్రజలకు తీవ్రమైన నష్టమన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హార్సిలీహిల్స్‌లో ఆయుర్వేద యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. యోగా కంటే ప్రజలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఎంతోముఖ్యమనిగుర్తుచేశారు.పేద ప్రజలు ఆహ్లాదకరంగా హార్సిలీహిల్స్ ను సందర్శించే అవకాశం లేకుండా దూరం చేయడమేకార్పొరేట్‌సంస్థలకుఅప్పగించడమని విమర్శించారు.బాస్ అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ యోగఅంతర్జాతీయవెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంభూములుఅప్పగించేబదులుపాఠశాలల్లో కళాశాలలో యోగా తరగతులు నిర్వహిస్తే మరింత అవగాహన పెరుగుతుందనిగుర్తుచేశారు.పతాంజలిసంస్థను తమిళనాడు ప్రభుత్వం బ్యాన్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పేదలకు రెండు సెంట్లు భూమి ఇవ్వడాన్ని పాలక వ్యతిరేకించే ప్రభుత్వాలు కార్పొరేట్లకు ప్రభుత్వ భూములు ధారాదత్తం చేయడం తగదన్నారు.ఇప్పటికైనా ఇలాంటి ఆలోచనలనుకూటమి ప్రభుత్వం విరమించుకోవాలన్నారు.

# మంచికి మారుపేరుగా పంజం సుకుమార్ రెడ్డి

పంచాయతీ ఎన్నికలలో పట్టు నిలుపుకున్న నాయకుడు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో వైసిపి రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పాటు చేసుకుని ఎన్నికలలో చెరగని ముద్ర వేసుకున్న నిలువుటద్దం పంజం సుకుమార్ రెడ్డి అని రాష్ట్ర మాజీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు వైసిపి సీనియర్ నాయకులు మాజీ జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి (62)శుక్రవారం తెల్లవారుజామున చెన్నైలో ప్రైవేట్ హాస్పిటల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చెన్నై నుండి కోడూరులోని వైసిపి కార్యాలయం నందు ఆయన పార్టీవ దేహాన్ని కార్యకర్తలకు వైసీపీ కార్యాలయంలో అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ గెలుపు కోసం ఆయన ప్రత్యేక శైలి కలిగి ఎన్నో మార్లు చక్రం తిప్పిన ఘనత పంజం కే దక్కుతుందని అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జిల్లాకే తలమానికంగా డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల యూనివర్సిటీని తేవడంలో పంజం సుకుమార్ రెడ్డికి తిరుగులేదని ,అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అత్యంత కుటుంబ మిత్రుడిగా ఉంటూ ఆయన 2019 ఎన్నికలలో ఆయన విశేష కృషిచేసి అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుకుమార్ రెడ్డి పై ప్రత్యేక ఆకర్షణీయంగా తనకంటూ వ్యవసాయ సలహా మండల చైర్మన్ గా పదవినిచ్చి ఆయనను ఎంతో గౌరవించారు. అదే కోణంలో వైసిపి ఎన్నికలలో సుకుమార్ రెడ్డి నిరంతరం సామాన్య కార్యకర్తలా పనిచేసి వైసీపీ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ముఖ్యంగా ఫీజులు కట్టలేని పిల్లలకు ఉచిత విద్యను అందించి తన పాఠశాల డాల్ఫిన్స్ డేల్ లో ఎంతోమందికి విద్యార్థులు నేర్పించి అత్యున్నత శిఖరాలకు చేరే విధంగా విద్యార్థులను యువ కెరటాలుగా తయారు చేసిన ఘనత సుకుమార్ రెడ్డికి దక్కిందన్నారు. ఇటీవల గత ఆరు నెలల క్రిందట అనారోగ్య రిత్యా చెన్నై ప్రైవేట్ ఆస్పత్రిలోచికిత్సపొందుతూ శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచినట్లు వారు తెలిపారు. కోడూరు వైసిపి రాజకీయాలలో పెద్ద దిగ్గజం నేల కోరిందని నేతలు కన్నీరుమున్నీరుగావిలపించారు. పంజం మృతికి శనివారం సెలవు ప్రకటించారు. రైల్వేకోడూరులో ప్రైవేటు పాఠశాలల మాజీ అధ్యక్షులుగా, గౌరవ అధ్యక్షులుగా పనిచేసిన పంజం సుకుమార్ రెడ్డిని గౌరవిస్తూ రైల్వేకోడూ రు లోని ప్రైవేట్ పాఠశాలల, కాలేజీల బృందం ఒక్కసారిగా శనివారం సెలవును ప్రకటిస్తూ ఆయన మృతికి రెండు నిమిషాలు మౌనం కూడా పాటించారు. అయితే ఆయన మృతికి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సిల్వర్ బిల్స్ అధినేత ఎం వి కుమార్, ఆదర్శ విద్యా నికేతన్ అధినేత కంచిరాజు చంగల్ రాజు, శ్రీ సాయి బాలాజీ అధినేతలు బాబు,ఉప్పలపాటిశ్రీనివాసరాజులు,గౌరీ శంకర్ పాఠశాల అధినేతలు గోపి, శ్రీ షిరిడి సాయి కళాశాల అధినేతలు చంగల్ రాజు, రవి కుమార్ రాజు, రెడ్డయ్యతోపాటు విక్టరీ పాఠశాలల అధినేతలు నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి పాఠశాల హెడ్ మాస్టర్ బాలయ్య,చెంగయ్య సిబ్బంది తొపాటు ప్రముఖ పారిశ్రామికవేత్త చియ్య వరం వేణు గోపాల్ రెడ్డి, కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు ఉప సర్పంచ్ తోట శివ సాయి, జిల్లా యువజన అధ్యక్షులుయలగచర్లశివాప్రసాద్ రెడ్డి, గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి, ఎంపీటీసీ పందేటి జనార్దన్ రాజు ఆర్యవైశ్య నాయ



కులుగునిపెట్టి రమేష్ మైనార్టీ నాయకులు వైయస్ అన్వర్ భాష కరిముల్లా మజీద్ సర్పంచులు దార్ల చంద్రశేఖర్, ఆనాల చెంగల్రెడ్డి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, రామకృష్ణ ఆర్ వి రమణ యజ్ఞం చంద్రశేఖర్, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర, కొప్పల శంకరయ్య రమేష్ నాగేంద్రబూంపల్లినాగరాజాఆంజనేయులు, అనంతరాజుపేటషఫీ,శెట్టిగుంటషఫీతదితరులు ఆయన మృతదేహానికి పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు ఆయనకు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# రేపు మదనపల్లెలో ఉచిత గుండె వైద్యశిబిరం

– ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాస్ నాయకుల పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భారతీయ అంబేద్కర్ సేన కోలార్ నారాయణ హృదయాలయ వారిచే 20వ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక మదనపల్లి అమ్మచెరువు మిట్ట మున్సిపల్ హై స్కూల్ నందు ఈనెల 29వ తేదీన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అమ్మచెరువు మిట్ట మున్సిపల్ హైస్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ మనిషి భౌతిక శ్రమకు దూరమై,మానసిక ఒత్తిడికి ఎక్కువగా గురవుతున్న నేపథ్యంలో గుండె సంబంధిత జబ్బుల బారినపడే వారి సంఖ్య ఎక్కువయిందని,గుండె జబ్బులు ప్రమాదకరమైనవి అయినా,ప్రస్తుతం వాటికి ఆధునిక వైద్యం అందుబాటులో ఉన్నదని సరైన సమయంలో గుండె జబ్బులను గుర్తించి వైద్యం చేయిస్తే ప్రాణాపాయ స్థితి నుండి సునాయాసంగా బయటపడవచ్చునన్నారు. గుండె జబ్బుల పై అవగాహన కల్పించడం,గుండెకు సంబంధించిన ఈసీజీ,ఏకో వంటి పరీక్షలు మరియు బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించడం రోగ నిర్ధారణ అయినవారికి కోలార్ నందు గల నారాయణ హృదయాలయ వారిచే ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించుకోవచ్చని తెలిపారు. ఇదే కార్యక్రమంలో అమ్మచెరువుమిట్ట మున్సిపల్ హైస్కూల్ హెడ్మాస్టర్ మరియు కోనేటి దివాకర్,ముత్యాల మోహన్ మాట్లాడుతూ తరచుగా గుండె పరీక్షలు చేయించు కోవాలని, గుండె పనితీరును తెలుసుకోవాలని వీటివలన ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి కోలార్ నారాయణ హృదయాలయ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడతాయని కావున 29వ తేదీన మదనపల్లిఅమ్మచెరువు మిట్ట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న నారాయణ హృదయాలయ వారి ఉచిత




గుండె వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు సూరి,గంగాధర్ పాల్గొన్నారు..

## వెలుగు ప్రత్యేక పాఠశాలలో ఘనంగా హెలెన్ కెల్లర్ డే






**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్టనందుగల వెలుగు సంస్థలో శుక్రవారం ఘనంగా హెలెన్ కెల్లర్ డేని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి హాజరయ్యారు. ఈసందర్భంగావెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ బాల్యం గురించి ఆమె గొప్పతనం గురించి ఎంతో చక్కగా వివరించారు. ఆమె జూన్ 27,1880లో జన్మించారని, హెలెన్ కెల్లర్ ఏడాదిన్నర సంవత్సరంలో ఉన్నప్పుడు తాను మెదడు తీవ్ర రుగ్మతకు గురై క్రమక్రమంగా చూపు,వినికిడి, తరువాత మాట్లాడే శక్తిని కోల్పోయారని తెలిపారు. అదేవిదంగా ఈమె పుట్టిన రోజునే మనం ప్రతి సంవత్సరం జూన్ 27న హెలెన్ కెల్లర్ డే జరుపుకుంటామని తెలియజేశారు. అమెరికాకు చెందిన రచయిత మరియు రాజకీయ కార్యకర్త,వికలత్వంతో బాధపడుతున్న హెలెన్ కెల్లర్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని,వికలాంగుల కోసం మరియు మహిళల హక్కుల కోసం సోషలిస్ట్ పార్టీలో చేరి,యుద్ధాల వారు కలిగే నష్టాల గురించి పోరాడుతున్నారని చెప్పారు. మహిళల హక్కులను గూర్చి పుంకానుపుంఖాలుగా పత్రికా రచనలు చేశారు. మహిళా హక్కుల సాధనకు స్వయంగా ఉద్యమాలు నడిపారు. ది స్టోరీ ఆఫ్ మై లైఫ్ గ్రంథ రచనతో తన పుస్తక రచనలకు శ్రీకారం చుట్టి అనేక ప్రఖ్యాత రచనలనువెలువరించారు. అదేవిదంగావెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మనకు చూపులేకపోతె నడవలేమనీ,ఎటువంటి పనులు చేసుకోలేమనీ,అలాంటిది ఆమె చూపును,వినికిడి,మాటలను కోల్పోయిన తన ఆత్మ ధైర్యాన్ని కూడా కోల్పోకుండా ఇలాంటి వికలత్వం కల్గిన ప్రతి ఒక్కరికి మార్గదర్శ కురాలుగా మారిందనీ,ఈమెను మనమందరం స్ఫూర్తిదాయకంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది,దివ్యాంగులు పాల్గొన్నారు.

## కోళ్లబైలు అబూ హురేరా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

– పాల్గొన్న వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు కోళ్లబైలు అబూ హురేరా మసీదులో మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగాస్థానికముస్లింలతోకలిసి ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. పెద్ద సంఖ్యలో ముస్లింలు హజరై నిస్సార్ అహ మ్మదుకు స్వాగతంపలికారు. గ్రామస్థులు పెద్దసంఖ్యలో విచ్చేసి నిస్సార్ అహమ్మదును కలిశారు. కోళ్ళబైలు వైసిపి నాయకులు, స్థానికులతో సమావేశమై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అధికారంలో లేకు న్నప్పటికీ ప్రజాసమస్యలపైనిరంతరంపోరాటం చేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు ముతవల్లి బవాజాన్, రియాజ్,మస్తాన్, వలి, ఇంతియాజ్,ఖాదర్ బాషా,జలాల్, యూనస్, సాదిక్,జబీవుల్లా,ఇర్ఫాన్,ఖిజార్‌ఖాన్, యాసిన్,అబ్దుల్లామసీదుకమిటీసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు చురుకుగా పని చేయండి

### గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర విజన్-2047 పకడ్బందీ అమలులో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకుగా సచివాలయ సిబ్బంది అత్యంత చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుపరిపాలన తొలి అడుగు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌పై ఎంపీడీఓలు, తాసిల్దార్లు, స్పెషల్ అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సిపిఓ డిఆర్డిఏ పిడి తదితరులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిమాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో ప్రభుత్వం నిర్దేశించిన 10 ప్రధాన సూత్రాలతో కార్యాచరణ ప్రణాళికను నిర్దేశించుకుని జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. డేటా మేనేజ్మెంట్, డేటా అనాలసిస్ లో సచివాలయ సిబ్బంది అత్యంత చురుకుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వా లక్ష్యాలు సాధించేందుకు తపనతో పని చేయాలన్నారు. ఇకనుండి నియోజకవర్గ యూనిట్లే కీలకం కానున్నాయన్నారు. ప్రధానంగా పేదరికం లేని సమాజం, ఉద్యోగాల కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి రవాణా సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్‌టెక్ విభాగాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశించారని ఈ దిశలో పయనించేందుకు ఎంపిక చేసిన సచివాలయ సిబ్బంది అత్యంత చురుకుగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకుని వాళ్ల ఉన్నతికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకు వెళ్లి అన్ని పారామీటర్లలో 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్-2047 తీసుకొస్తే దానికి అనుబంధంగారాష్ట్రంలోస్వర్ణాంధ్ర-2047విజన్ రూపకల్పనకు నిరంతర కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద గృహ వినియోగదారులు తమ ఇళ్ల పైకప్పుపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకోనేలా విస్తృతఅవగాహనకల్పించాలనిఏపీఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించి విజయవంతం చేశారని కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు.

# మానసిక ఒత్తిడి భరించలేకున్నాం

### సెలవు పై వెళ్లనున్న పంచాయతీ కార్యదర్శులు

**రైల్వేకోడూరు,మేజర్‌న్యూస్ :**

రైల్వే కోడూరు మండలంలో పని చేస్తున్న గ్రామ కార్యదర్శులు విపరీతమైన టేన్షన్ తో కూడిన పనులను కార్యదర్శులకు అప్పజెప్పడంతో తీరిక లేకుండా ఉద్యోగాలు చేయలేకున్నా మని శుక్రవారం గ్రామ కార్యదర్శులుఇన్చార్జిఎంపీడీవోసిహెచ్ నాగార్జునకు సెలవుల పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేయవలసిన పనులను కూడా మేమే చేయాలని అప్పజెప్పడంతో



తీవ్రంగా మానసిక ఒత్తిడికి గురై సమ యానికిభోజనంతినేసమయంకూడా సరి పోవటం లేదని మనస్థాపం చెంది రెండు రోజుల పాటు సెలవు పెట్టి సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ వద్ద నిరసనను తెలియజేసి ఉద్యోగాలలో ఉండాలో లేక వెళ్ళిపోవాలో అన్నతీర్మానంతోసెలవులుపెట్టినట్లు స్థానికకార్యదర్శులు మహేష్, హరితమ్మ,లక్ష్మయ్య, దొరబాబు, జ్యోతి, దుగ్గిరెడ్డి,ప్రసన్న, సురేష్ తదితరులు ఆవేదనతో వెలుబుచ్చారు.

# స్కూటర్ నిఢీకొన్న కారు : వ్యక్తి మృతి



**ఓబులవారిపల్లి , మేజర్‌న్యూస్:** ముక్కా వారి పల్లి పంచాయతీ అమృత వారి పల్లి బైపాస్ రోడ్డు యందు గుండ్లనారాయణ వయసు(40)అనే వ్యక్తి కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. హరిజనవాడ నుండి నేరుగా రోడ్డుమీదకు స్కూటర్లో వస్తున్న తరుణంలో బైపాస్ రోడ్డు యందు వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో ఒక్కసారిగా మృత్యువాత పడినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసు బృందం చేరుకొని అక్కడ జరిగిన ప్రమాదాల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈప్రాంతంలో ప్రతిరోజు ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంటుందని ఈప్రాంతంలో ఎక్కువగా భారీ వాహనాలు రోడ్డుకు ఇరువైపులా నిలుపుదల చేస్తారని ఇష్టానుసారంగా ఎక్కడబడితే అక్కడ వాహనాలు ఆపి ఉన్నట్టుండి బయలుదేరుతుంటారని వీటిని కట్టడి చేసే అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ఎక్కడబడితే అక్కడ స్పీడ్ బ్రేకులు అమర్చారని అమర్చిన స్పీడ్ బ్రేకుల దగ్గర ప్రమాద సూచికలు వేయాలని ఎన్నిసార్లు పై అధికారులకు తెలియజేసిన స్పందన లేదని గ్రామ ప్రజలు తెలిపారు.



# గొల్లపల్లి రేషన్ డీలర్‌గా సింగనమల సౌజన్య

**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేలి మండలం గొల్లపల్లి రేషన్ డీలర్ షాప్ నెంబర్ 3 నీ సింగనమల సౌజన్యకు కేటాయించడం జరిగింది. ఈ మేరకు సబ్ కలెక్టర్ నుండి సౌజన్యకు నియామక పత్రాన్ని కూడా అందజేశారు. త్వరలోనే రేషన్ షాప్ మూడు నందు సౌజన్య ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు సరఫరా ఉంటుందని అధికారులు తెలియజేశారు. దళిత కోటాలో ఉన్నత విద్యావంతురాలుకి రేషన్ షాప్ కేటాయించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తానని, తనకు అత్యవసర సరుకుల పంపిణీ అవకాశం కల్పించినందుకు అధికారులకు, నాయకులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.



# పని భారం తగ్గించండి : పంచాయతీ కార్యదర్శులు

**చిట్వేల్ ,మేజర్ న్యూస్:** పని భారం తగ్గించమంటూ శుక్రవారం మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని పంచాయతీల కార్యదర్శులు పనిభారం తగ్గించాలంటూ ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీవోని సామూహిక సెలవు 28వ తేదీ శనివారం ఇవ్వమని కోరారు. పని భారం గురించి సంబంధిత కలెక్టర్ నీ కలిసేందుకు అనుమతిఇవ్వమని వారు కోరారు అని తెలియపరిచారు.




## విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి**

**నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**